నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి..
ప్రకాశం బాపట్ల
సోమవారం 10 నవంబరు 2025
పేజీలు 8





- కనిగిరి ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు శుభ పరిణామం
- యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం
- జగన్ హయాంలో ప్రకాశం జిల్లాలో అభివృద్ధి శూన్యం
- సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి
- లింగన్నపాలెంలో పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే ఉగ్ర, కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలన

# 11న సీఎం చంద్రబాబు పర్యటన

పిసిపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలంలో ఈనెల 11న జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు స్థానిక శాసనసభ్యుడు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు కలిసి ఆదివారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై మంత్రి అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో ఎం.ఎస్.ఎం.ఈ పార్కులు, బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఈనెల 11న పీసీ పల్లితో పాటు రాష్ట్రంలో మరి కొన్ని ఎం.ఎస్.ఎం.ఈ పార్కులు పర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. నిరుద్యోగి రహిత ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ కాలికి బలపం కట్టుకొని దేశ విదేశాల్లో పర్యటిస్తున్నారన్నారు. లోకేశ్ దీపావళి పండుగ నాడు కూడా కుటుంబ మిగతా 8లో



## సమాజ వైద్యులు మన నేతలు

మొన్నటి దాకా నాడిపట్టి ప్రజావైద్యం చేసిన ఆ ఇద్దరు డాక్టర్లు నేడు సమాజం నాడిపట్టి ప్రజా సమస్యలకు వైద్యం చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 11న జిల్లా పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారిరువురూ చెట్టుకింద కూర్చొని పర్యవేక్షిస్తూ ముచ్చటించారు.

# సమస్యలను పెండింగ్‌లో ఉంచొద్దు

### మీ పరిధిలో లేకుంటే పై అధికారులకు పంపాలి - అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఏలూరి

### ఇంకొల్లు, మార్టూరులో పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని త్వరితగతిన పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్యనూ పెండింగ్‌లో ఉంచకూడదని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు ఆదేశించారు.అదివారం ఇంకొల్లు, మార్టూరు ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఏలూరి పర్యటించారు. మండల స్థాయి అధికారుల పరిధిలో లేని సమస్యల పరిష్కారానికి తక్షణమే పై అధికారులకు పంపి చర్యలు తీసుకొనేలా చూడాలని సూచించారు. గ్రామాలలో ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలు, అభ్యర్థనలను స్వయంగా స్వీకరించారు. స్థానికుల సమస్యలను విని వెంటనే సంబంధిత శాఖల అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి అవసరమైన సూచనలు ఇచ్చారు.గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు , డ్రైన్ ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రజలకు చేరువగా ఉండి, వారితో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను తీర్చడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. గ్రామాల్లో రోడ్లు, సైడ్ డ్రెయిన్ల, విద్యుత్, సంక్షేమ పథకాల లబ్ధిదారుల సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారం కోసం బాధ్యులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కవ సమయం తీసుకునే అర్జీలను ట్రాక్





చేసి పరిష్కారం వచ్చే వరకు ప్రజలకు సమాచారం అందించాలని అధికారులను ఆయన కోరారు. పర్యటనలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త విక్రమ్ నారాయణ,ఇంకొల్లు మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బోడెంపూడి సుబ్బారావు, కర్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పునః ప్రారంభమైన కార్తీక స్నానాలు

### సూర్యలంక బీచ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### పరిశీలించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

సూర్యప్రతినిధి, బాపట్ల

సముద్రంలోకి మద్యం మత్తులో దిగడం, ఈత కొట్టడం నిషేధమని, ఎవరైనా ఆటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో తాత్కాలికంగా కొద్ది కాలం పాటు మూసివేసిన సూర్యలంక బీచ్‌ను శనివారం నుంచి పునః ప్రారంభించారు. యాత్రికులను, భక్తులను అనుమతిస్తున్నారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ సూర్యలంక సముద్రతీరం వద్ద భద్రత ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. భక్తులు, యాత్రికుల భద్రతకు పోలీస్ అధికారులు తీసుకున్న రక్షణాత్మక చర్యలను పరిశీలించారు. వాచ్ టవర్స్ పై నుంచి సముద్రతీరాన పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. స్వయంగా డ్రోన్‌ను ఎగురవేసి అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. సూర్యలంక మెరైన్ పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి, యాత్రికుల భద్రతాపరంగా తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్, మెరైన్ అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సుమారు 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వాటిని మెరైన్ పోలీస్ స్టేషన్‌లోని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసినట్లు వెల్లడించారు. ఈ





కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డిఎస్పి ఎం.డి.మొయిన్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, బాపట్ల రూరల్ సిఐ ఎం.శ్రీనివాసులు, చీరాల రూరల్ సిఐ పి.శేషగిరి, మెరైన్ పోలీస్ అధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## 108 కేజీల విభూదితో పరమేశ్వరునికి అభిషేకం



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణం పేరాలలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత పునుగు రామలింగమల్లేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వరునికి 108 కేజీల విభూదితో ఆదివారం అర్చకులు అభిషేకం నిర్వహించారు. కార్తీకమాసం ఆరుద్ర నక్షత్రం కలిపి రావడంతో స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం108 కేజీల విభూదితో విశేష అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామిని దర్శించుకొని విభూది అభిషేకాన్ని తిలకించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కారంచేటి నగేష్ స్వామివారి విశిష్టతను వివరించారు.

## సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ 53 వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోత్రనామాలతో మంత్రి కుటుంబ సభ్యుల పేర్లతో అభిషేకము, అర్చన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకమండలి అధ్యక్షుడు చుండూరు మురళి సుధాకర్‌రావు, సభ్యులు నూతి ప్రసాద్, సుబ్బారావు, సురేష్ బాబు, చందు, గోపి, ఆంజనేయులు, కోటేశ్వరరావు, నాగమ్మ, వెంకటరత్నం ,పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సిఐ రాంబాబు కౌన్సిలింగ్




బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పి బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు.బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ని ఐరాంబాబు, సిబ్బందితో ఆదివారం స్థానిక గడియారస్తంభం సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. కార్తీక మాసం సందర్భంగా సూర్యలంక బీచ్‌కి ద్విచక్ర వాహనాల మీద వస్తున్న విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## నిచ్చయతాంబూల వేడుకలకు హాజరైన మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



బాపట్ల మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గం నగరం మండలం ముత్తుపల్లి అగ్రహారానికి చెందిన మాజీ సైనికుడు వందు సీతారాం కుమార్తె స్వాతి, శ్రీనివాస్ ల నిచ్చయతాంబుల వేడుకలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు. కాబోవు నూతన వధూవరులను దీవించి ఆశీర్వచనాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నిజాంపట్నం మండలం సొసైటీ చైర్మన్ మైలా రామ నరేష్, రాష్ట్ర మాజీ సైనిక కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, రుక్మదరరావు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్నికాయిట్ విజేతలకు ఎమ్మెల్యే బహుమతుల పంపిణీ

చీరాల మేజర్‌న్యూస్:చీరాల నియోజకవర్గం నుండి ఉత్తమ క్రీడాకారులను తయారు చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.ఆదివారం పట్టణం లోని స్థానిక ఎన్ ఆర్ అండ్ పి ఎం హై స్కూల్ గ్రౌండ్ లో జరుగుతున్న 42వ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నికాయిట్ పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే కొండయ్య చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇప్పటికే పలమార్లు నియోజకవర్గంలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం జరిగిందని ప్రోత్సహించడం అన్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న క్రీడలకు సంబంధించి సుమారు 19 జిల్లాల నుండి




వచ్చిన సుమారు 200మంది బాల బాలికలకు అన్ని వసతులు నియోజకవర్గ అధికారప్రతినిధి మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు చెప్పారు. పోటీలలో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాకారులు పోటీలలో అనుభవం సాధించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని సూచించారు. విశ్వవిజేత శ్రీ చరణిలా రాష్ట్రం గర్వించదగే ఆణిముత్యాల్లా పోటీదారులు సిద్ధం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి రమేష్, జిల్లా చైర్మన్ దేవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు అలేఖ్య కోశాధికారి కొల్లయ్య లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కొతవరపు జనార్ధనరావు, నాయకులు తేలప్రోలు నాగేశ్వరరావు, పిక్కి నారాయణ, అనపర్తి వనజ, రత్నబాబు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి: ఎస్ఐ

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ ఐ మర్రి వెంకట శివకుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమా మహేశ్వరరావు ఆదేశాల మేరకు రూరల్ సర్కిల్ సి ఐ బి హరికృష్ణ ఆధ్వర్యంలో చందోల్ ఎస్ ఐ మర్రి వెంకట శివకుమార్ తన పోలీస్ స్టేషన్ పరిధిలోని చందోలు బాపట్ల హైవే పై వాహనాలు తనిఖీ చేపట్టారు.ఈ మధ్య కాలంలో రోడ్ ప్రమాదాల అధికంగా జరుగుతున్న నేపథ్యంలో రోడ్ ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా వాహన తనిఖీ చేపట్టిన ఆయన వాహన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. సరైన ధృవ పత్రాలు, లైసెన్స్, హెల్మెట్ లేని వారికి చలానా విధించారు. జిల్లా ఎస్పి ఉమా మహేశ్వరరావు ఆదేశాల మేరకు వాహన భద్రత నియమాల చేపట్టిన ఎస్ ఐ శివ కుమార్ వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై కలిగే ప్రయోజనాలు గూర్చి అవగాహన కల్పించారు. వాహనదారులను ఉద్దేసించి ఆయన మాట్లాడారు. వాహనం నడిపే వారు తమ కుటుంబ బాలను దృష్టిలో పెట్టుకొని బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## మత్స్యకార కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ

అద్దంకి మేజర్‌న్యూస్: మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు మండలంలోని మణికేశ్వరం గ్రామంలోని 20 కుటుంబాలకు ఆదివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. 50కేజీలు బియ్యం, కందిపప్పు కేజీ, పంచదార కేజీ, నూనె కేజీ, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా మాట్లాడుతూ వృత్తిపై ఆధారపడి జీవనోపాధి నడుపుకునే కుటుంబాలు తుఫాను వల్ల నష్టపోయిన వారికి ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలను



పునరుద్ధరించడానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, మాధ్యూస్, ఆదినారాయణ, ప్రసాద్, బలరామిరెడ్డి, ఆశీర్వాదం, ఫ్రాన్సిస్, పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

## స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు

రేపల్లె, మేజర్‌న్యూస్: ఇసుకపల్లిలో వేంచేసియున్న శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు కార్తీక మాసము ఆరుద్ర నక్షత్రమున స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు అన్నాభిషేకము లక్ష బిల్వార్చన అత్యంత వైభవంగా జరిగింది. మంత్రపుష్పము ఈ కార్యక్రమానికి అనగాని శివప్రసాద్ వారికి వేద పండితుల ఆశీర్వచనము దరిమెల తీర్థప్రసాదములు వితరణ



దేవాలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు స్వామివారి అన్నప్రసాదము అనగాని శివప్రసాద్ చేతుల మీదుగా వితరణ జరుగును కార్య నిర్వాహణాధికారి దీవి వెంకటప్పలాచార్యులు పర్యవేక్షణలో అర్చక బృందము కొమ్మూరు శివ రామ కృష్ణప్రసాద్, కొమ్మూరు పవన్ కుమార్‌శర్మ, యాగ్నిక స్వామిగా మణిశర్మ వేద పాఠశాల విద్యార్థులు ఈ పూజలో పాల్గొన్నారు.

## అనంత భోగేశ్వరస్వామి శ్రీ పార్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: పంచమి ఆరుద్ర నక్షత్రంను పుష్కరించుకొని కొల్లూరులోని శ్రీ అనంత భోగేశ్వరస్వామి వారికి శ్రీ పార్వతి అమ్మవారికి ప్రత్యేకపూజలు ఆదివారం నిర్వహించారు. అమ్మవార్లకు దేవస్థానం బ్రాహ్మణ సంఘం వారిచే మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, లక్ష బిల్వర్చన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను అర్చకులు కొమ్మూరు వెంకట శివప్రసాద్, గాదేపల్లి శివశర్మ నిర్వహించగా దేవస్థానం బ్రాహ్మణ సంఘం సభ్యులు పర్యవేక్షించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## ప్రసన్నాంజనేయ స్వామి అన్నదానానికి విరాళం

అద్దంకి మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి అన్నదాన సత్రంలో నిత్య అన్నదానానికి ఎర్రిబోయిన బాబురావు, కుమితం వెంకటసుబ్బారెడ్డి రూ.20,232విరాళం అందించారు. ప్రతి సంవత్సరం దాత కోరుకున్న రోజున అన్నదానం జరిగేటట్లుగా రూ. 20,232 విరాళం దేవస్థాన పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళి సుధాకర్‌రావుకి అందజేసారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు సురేష్ బాబు, సింగరకొండ పాలెం పార్టీ నాయకులు స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకొని తీర్థ ప్రసాదాలు తోపాటు వేద పండితుల ఆశీర్వచనం అందించారు.

## వేయి స్తంభాల ఆలయంలో దీక్షాపరులకు అన్నదానం



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని భవాని సెంటర్ నందు గల వేయి స్తంభాల ఆలయంలో మాలాధారణ దీక్షాపరులకు నాగులపాడు తెలుగు యువత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని కార్యక్రమాన్ని చేపట్టినట్లు పెంట్యాల రామాంజనేయులు తెలిపారు. ముందుగా ఆలయంలో పూజల నిర్వహించారు. అనంతరం అయ్యప్ప, శివమాల ఆంజనేయ, వెంకటేశ్వర స్వామి, భవాని మాలా దీక్ష పరులు 800 మందికి అన్నదానం నిర్వహించారు. ధనుంజయరావు నిర్వహణలో తెలుగు యువత బాధ్యులు మందపల్లి శ్రీకాంత్, అదుసుమల్లి బ్రహ్మం, నర్రా యశ్వంత్, కరి నరేంద్ర తదితరులున్నారు.

సూర్య www.suryaa.com
సోమవారం 10 నవంబరు 2025








# ఘనంగా విశ్వబ్రాహ్మణ కార్తీక వన సమారాధన

పంగులూరు, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గం స్థాయిలో సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం నందు విశ్వబ్రాహ్మణ కార్తిక వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పూజా కార్యక్రమం జండా ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.అనంతరం చిన్నారులతో నిర్వహించిన భరతనాట్యం అందర్నీ అలరించింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ బ్రహ్మశ్రీ చింతాడ బ్రహ్మానందంచే ఆధ్యాత్మిక ప్రసంగం నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులతో పూజా కార్యక్రమం పాలా భిషేకం వేద పండితులు నిర్వహించారు. మహిళ లకు, పిల్లలకు పలు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అంద జేశారు. ఐదు మండలాల నుంచి వందలాదిమంది విశ్వబ్రాహ్మణ సంఘీయులు వనభోజన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సుమారుగా 1200కి పైగా సంఘీయులు పాల్గొన్నారు. సింగరకొండ విశ్వబ్రాహ్మణ సంఘం అన్నదాన సత్ర నిర్వాహకులు వచ్చిన వారందరు కూడా ఎటువంటి అసౌకర్యం లేకుండా కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సత్ర అధ్యక్షులు దంతనాల కనక రత్నాచారి, చింతలపూడి వీరయ్య, పూసపాటి సాంబశివరావు, పామర్తి శ్రీనివాసరావు, వెంకటాపురం ఆచారి, నియోజకవర్గంలోని ఐదు మండలాల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు , అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


# బ్లాక్ మెయిల్ పాల్పడేవారిని అరికట్టాలి: ప్రత్తిపాటి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ రంగ సంస్థల్లో, సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్స్ ద్వారా అవినీతికి పాల్పడే వారిని అరికట్టాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం బాపట్ల ఎన్‌జిఓ కార్యాలయంలో ఎఫ్‌ఆర్టీఐ ముఖ్య కార్య కర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మద్దిబోయిన అమృతరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి విచ్చల విడిగా పెరిగిపోయిందని, పేదల సమస్యలు పరిష్కారం కావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ కార్యకర్తలు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారని, అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా మని చెప్పారు. త్వరలో బాపట్ల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి శేఖర్ బాబు తెలిపారు.పలు సమస్యల పరిష్కారానికి ఎఫ్ ఆర్టీఐ ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యేలా చూస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరకొండ రాము తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బ్రహ్మారెడ్డి, సలీం, బడుగు కిషోర్, మాజీ కౌన్సిలర్ యెషయా తదితరులు పాల్గొన్నారు.

## అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పట్టించుకోండి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయమునందు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు ఆదివారం మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథరెడ్డిని కలిశారు. విధులలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను కమీషనర్‌కు విన్నవించారు. ప్రధాన సమస్య అయినటువంటి అనారోగ్య కారణాల సమయంలో, ఇతర అత్యవసర సమయంలో బదిలీ పనివారిని నియమించుకొనే సౌలభ్యాన్ని కల్పించవలసినదిగా తెలుపగ కమీషనరు సానుకూలంగా స్పందించారు.ఆలాగుననే పట్టణ జనాభా పెరిగినందున ఎక్కువ పని వారిని పెంచవలసినదిగా అడుగగా స్పందించిన కమిషనర్ 40 మంది పరిశుద్ధ కార్మికులను నియమించడానికి అనుమతి నిమిత్తం ప్రభుత్వానికి లేఖ రాస్తామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ విధంగా కమిషనర్ ప్రతి సమస్యకు సానుకూలంగా స్పందించి మా పక్షాన ఉంటానని హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

– పట్టణ టీడీపి అధ్యక్షులు ఫిరోజ్ –



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 11న పిసిపల్లి మండలం లింగన్నపాలెం గ్రామం నందు జరుగు ఎమ్ఎస్ఎమ్ ఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని టీడీపి నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. అదివారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ టీడీపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఎమ్ఎస్ఎమ్ ఈ పార్కు ఏర్పాటు ద్వారా పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. పట్టణంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు ,అనుబంధ సంఘ అధ్యక్షులు, 20 వార్డుల ఇన్చార్జిస్, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్, కెఎస్ఎస్ సభ్యులు, తెలుగు మహిళలుఅందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తమ్మనేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్, వివిఆర్ మనోహర్ రావు, బుల్లా బాలబాబు, పెన్నా వెంకటేశ్వర్లు, షేక్ జంషీర్, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, చిన్నగంజాంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవాధికారసంస్థ చైర్మన్ ఎం.సుధా హాజరై విద్యార్థినులకు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం.సుధా మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని 1987 లో ఏర్పాటు చేసిన లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ ప్రకారం 9 నవంబర్ 1995న అమలు చేసారు. ప్రతి సంవత్సరం నవంబర్ 9న దినోత్సవం జరుపుకుంటామన్నారు. విద్యార్థినులు తమ చుట్టూ జరుగుతున్న వివిధ రకాల మోసాలు, ప్రలోభాల పట్ల జాగ్రత్త వహించాలని, విద్యపై దృష్టి కేంద్రీకరించుకోవాలని సూచించారు. అలాగే గుడ్ టచ్–బ్యాడ్ టచ్, ఫోక్సో యాక్ట్, బాల కార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, గృహహింస చట్టం వంటి చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ ఎం.సుమాంజలి, ట్రైనీ ఎస్ఐ కుమారి అనూష, చీరాల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ఏ.రామకృష్ణారెడ్డి, పి.ఎల్.వీలు ఎం.రామారావు, ఎస్.డి.మతీన్, జె.సాయికృష్ణ, పోలీసు సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి దివ్యాంగుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: చంద్రబాబు పిపిపి విధానాన్ని తీసుకొనివచ్చి పెత్తందారులకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న బాపట్ల జిల్లా దివ్యాంగుల, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లా రామయ్య తీవ్రంగా తప్పు పట్టారు.మెడికల్ కాలేజీల నిర్మాణానికి ఈ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సిఎం వైయస్ జగనన్న పిలుపుమేరకు ప్రజలతో కోటి సంతకాలు సేకరణ జరుగుతుంది. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ మన నాయకుడు కోన రఘుపతి నాడు బాపట్ల ప్రజల కొరకు మెరుగైన వైద్యసదుపాయాలు అందించటం కోసం జగనన్న సహకారంతో మెడికల్ కాలేజీని 500 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి వాటి నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించటం జరిగిందని తెలిపారు. మన బాపట్లలోని ప్రజలు ప్రతి ఒక్కరూ కూడా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా బాపట్ల మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం సహకారం అందించాలని చల్లా రామయ్య కోరారు. ఈ కార్యక్రమంలో 11 వ వార్డు వైసీపీ నాయకులు బి.పాల్ ఈమని శ్రీకాంత్, ప్యార్లీ చిన్నా, దోపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు వెదులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెదులపల్లి సెంటర్‌లో, ప్రమాదాలకు (బ్లాక్ స్పాట్స్) ప్రాంతాలను సందర్శించి, రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా అనేక విలువైన సూచనలు చేశారు. అలాగే స్థానిక ప్రజలతో మాట్లాడి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా డిజిపి సూచనల మేరకు జరుగుతున్న ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్ అమలు పరిస్థితిని పరిశీలించి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సూర్య
www.suryaa.com



# ఘనంగా మంత్రి గొట్టిపాటి జన్మదిన వేడుకలు







అద్దంకి మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా ఏర్పాటు చేసిన భారీ కేకును వ్యవసాయ మిషన్ డైరెక్టర్ నాగినేని రామకృష్ణ, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావులు కోసి నాయకులకు, కార్యకర్తలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేసిన అభివృద్ధిని వివరించారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో విద్యార్థులకు సైకిల్ వికలాంగులకు ట్రై సైకిళ్ళు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందించారన్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. అనంతరం దివ్యాంగుల ఆధ్వర్యంలోనూ పుట్టిన రోజు కేకును కట్ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మానం మురళీమోహన్ దాస్, కార్యదర్శి రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు నాగరాజు, సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాల చైర్మన్లు చుండూరి మురళి సుధాకర్ రావు, గుంజి శ్రీనివాసరావు, డీసీ చైర్మన్ బండారుపల్లి శ్రీనివాసరావు, కరి పరమేష్, కుందారపు రామారావు, గార్లపాటి శ్రీనివాసరావు, కాకాని అశోక్, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, కోనేటి అనిల్, సంధి రెడ్డి రమేష్, సంధి రెడ్డి శ్రీనివాసరావు, రంగశెట్టి సాంబశివరావు, దామా సురేంద్ర, విక్రమ్, మాగులూరి గోపాలకృష్ణ, పెంట్యాల రామాంజనేయులు, చాగంటి రాజేంద్ర, త్రిమూర్తులు, అంకం నాగరాజు, స్టాలిన్, చింతా వెంకటేశ్వర్ రెడ్డి, చెన్నుపాటి వీరాంజనేయులు, కటారి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



## కార్తీక వన సమారాధనలో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల మేజర్ న్యూస్: చీరాల మండలం పేరాల ముత్యాల పేటలోని శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి చెట్టు వద్ద శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య కొబ్బరి కాయ కొట్టి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ముత్యాల పేట యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి 43వ వార్షికోత్సవ కార్తీక మాసం మహా సమారాధన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వేటపాలెం మండలం రామాపురంలో పాకల నాగరాజు నూతనంగా నిర్మిస్తున్న రిసార్ట్స్ నందు సత్యనారాయణ స్వామి వ్రతం పూజలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా పచ్చ మొగిలిలో నిర్వహించిన యాదవ కార్తీక మాస వన సమారాధాన కార్యక్రమంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల వన్టౌన్ సీఐ సుబ్బారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపాటి లక్ష్మీని కలసిన వైస్ ఎంపిపి వెంకటేశ్వరరెడ్డి





తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌ని తాళ్లూరు వైస్ ఎంపీపీ యిడమ కంటి వెంకటేశ్వర రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యిడమకంటి రమాదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తాళ్ళురు ఎంపీటీసీగా గెలుపొంది వైస్ ఎంపీపీగా ప్రమాణం చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత గొట్టిపాటి లక్ష్మీ నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది. కాబట్టి వారి అభివృద్ధికి నా వంతు సహకారం కోసం త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వా హాక కార్యదర్శి మానం రమేష్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకట్రావు, మాజీ మండల బీసీ సెల్ పిన్నిక రమేష్, నవులూరి విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల అర్జీలపై నేడు అధికారులతో కలెక్టర్ సమీక్ష



సూర్య ప్రతినిధి బాపట్ల: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై సోమవారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్‌లో, మండల తహశీల్దార్ల కార్యాలయాలలోను తహశీల్దార్లు, ఎంపీ డి ఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధిం చిన సమాచారం తెలుసుకోవడానికి 1100నంబర్‌కు కాల్ చేయవచ్చునని, Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పశ్చిమ ప్రకాశంలో పారిశ్రామికాభివృద్ధికి నాంది

- సీఎం చంద్రబాబు పర్యటన శుభదాయకం
- బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా కనిగిరిలో ఈనెల 11న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎంఎస్ఎంఈ పార్క్‌కు పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో ప్రారంభోత్సవం చేసి పరిశ్రమల విస్తరణకు నాంది పలుకనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడనుంది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా పర్యటనకు రావడం ఎంతో శుభదాయకం. ఈ సందర్భంగా జరుగు చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. సుమారు 50 ఎకరాల్లో 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ పార్కు ఏపీ అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడు తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పశ్చిమ ప్రకాశం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఏపి బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

# అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత


### అడవిలోని ప్రకృతి అందాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుతాం

### దిగువమెట్ట అటవీ ప్రాంతంలో 'వన విహారీని' ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల




గిద్దలూరు, మేజర్‌న్యూస్: అడవుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం, దిగువమెట్ట అటవీ ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మొదటగా మొక్కలను నాటి పర్యాటకుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన "వనవిహారీ" వుడెన్ కాటేజ్ లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడుతూ మానవుని జీవన విధానం మానవుని జీవనశైలి ప్రకృతి నుండే ప్రారంభం అయ్యిందని ప్రకృతిలోని అందాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సిఎఫ్, ఎఫ్‌డిపిటి బి.విజయ్ కుమార్, గిద్దలూరు డిఎఫ్ఓ నిషా కుమారి, ఐఎఫ్ఎస్సి అనురాగ్ ఐఎఫ్ఎస్సి, జి.విగ్నేష్ ఐఎఫ్ఎస్సి, ఎఫ్‌బిఓ పి.అంకయ్య, తెలుగుదేశం నాయకులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశా వలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నక్కా శ్రీనుకు ఘన సన్మానం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: విజయవాడ ఇంజినీరింగ్ మున్సిపల్ సెక్రటేరియట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి ప్రమాణస్వీకారం చేసిన సోదర సమానంగా అభిమానించే నక్కా శ్రీనుకు ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్..యు.సి కార్యదర్శి పసుపు సైనికుడు ఈదర మల్లయ్య శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## నక్కా శ్రీను పదవీ స్వీకారంలో ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా నక్కా శ్రీను పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం విజయవాడలోని ఆర్ అండ్ బి హెచ్ఓడి ఐకాన్ భవనంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ నక్కా శ్రీనును అభినందిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల టిడిపి అధ్యక్షులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గూడూరి ఎరిక్షన్ బాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరిక్షన్ బాబు నక్కా శ్రీను వంటి ప్రజానాయకుడు రాష్ట్ర రహదారి అభివృద్ధి రంగంలో కీలక పాత్ర పోషిస్తారని విశ్వసిస్తున్నాను. ఆయన నియామకం పార్టీకి, ప్రజలకు గౌరవంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు నక్కా శ్రీనుకు శుభాకాంక్షలు తెలియజేశారు.






# ఘనంగా మంత్రి గొట్టిపాటి పుట్టినరోజు వేడుకలు

## పలుచోట్ల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కార్యకర్తలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: ఆదివారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. దీనిలో భాగంగా గుంటుపల్లి గ్రామం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు వేడు కలు మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్య క్షుడు ధూళిపాళ్ల హనుమంతరావు మాట్లా డుతూ మండల అభివృద్ధికి మంత్రి రవికుమార్ సేవలు మరువలేనివని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు, గొట్టిపాటి లక్ష్మయ్యకు మిఠాయిలు తినిపించిన ఆయన కార్య కర్తలకు స్వీట్లను పంచి పెట్టారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు నూనె యెహాను, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కత్తి అశోక్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, సొసైటీ అధ్య క్షులు, నీటి సంఘం అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అడ్డ రోడ్డులో మంత్రి గొట్టిపాటి జన్మదిన వేడుకలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డరోడ్డులో స్థానిక గొట్టిపాటి అతిథి గృహంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తల మధ్య రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి. గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సంతమాగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు మాట్లాడుతూ "ఫ్యాక్షన్ నియోజకవర్గంగా ముద్ర ఉన్న అద్దంకి నియోజక వర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన ఘనత మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి చెందుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే మండలంలో అన్ని గ్రామాలలో సైడ్ డ్రైనేజీలు పక్కా రోడ్ల నిర్మాణాన్ని చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండలా టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి అట్లా పెద్ద వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి చింత రామారావు మాజీ



ఎంపీపీ సన్నిబోయిన ఏడుకొండలు క్లస్టర్ ఇంచార్జి కంచేటి మురళి ధూపాటి ఏసోబు ముస్లిం నాయకులు మాతాదు భాష పసుపులేటి కోటేశ్వరరావు దుద్దేల గాలయ్య తదితరులు పాల్గొన్నారు

## ముప్పవరంలో మంత్రి గొట్టిపాటి జన్మదిన వేడుకలు

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడు అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న ప్రజానాయకుడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అని అద్దంకి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్మోహన రావు అన్నారు. ఆదివారం మండలంలోని ముప్పవరం గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు గరిమిడి జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్‌చేసి నాయకులకు కార్య కర్తలకు పంచిపెట్టారు. బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే గొప్ప నాయకుడు గొట్టిపాటి రవికుమార్ అని గరిమిడి జగన్మోహన్రావు అన్నారు. గొట్టిపాటి పుట్టినరోజు సందర్భంగా ముప్పారంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములు, ఇతర స్వాములకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గొట్టిపాటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముప్పవరం



తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు వేల్పుల మరియాదాసు, జనసేన పార్టీ అధ్యక్షులు ఫణి, భాను సొసైటీ ప్రెసిడెంట్లు అల్లం నేని బ్రహ్మానందం, సింగరకొండ, వెంకటరావు, బాచిన చౌదరి బాబు, బాచిన త్రివేణి బాబు, చిలుకూరి నాగేశ్వరరావు, బాచిన శేషగిరి, గడ్డం నాగేశ్వరరావు, నార్నె సుబ్బారావు, భావనారాయణ, పవన్, శ్రీనివాస్ రెడ్డి, జాగార్లమూడి శ్రీనివాసరావు పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మీని కలసిన తాళ్లూరు వైస్ ఎంపిపి, మాజీ వైస్ ఎంపిపి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌ని తాళ్లూరు వైస్ ఎంపీపీ యిడమకంటి వెంకటేశ్వర రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యిడమకంటి రమాదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మానం రమేష్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకట్రావు, మాజీ మండల బీసీ సెల్ పిన్నిక రమేష్, నవులూరి విద్యా సాగర్ పాల్గొన్నారు.

## తుపాను పభావిత ప్రాంతాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ భావన



చిన్నగంజాం మేజర్‌న్యూస్: మండలంలోని తుఫాన్ ప్రభా విత ప్రాంతాలను జాయింట్ కలెక్టర్ భావన శనివారం పరి శీలించారు. మోంథా మండల పరిధిలోని చిన్నగంజాం, కొమ్మ మూరు కెనాల్, కడవకుదురు గ్రామాల పరిసర ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా నీటము నిగిన వరి పంటలను ప్రత్యక్షం గా చూశారు. పంట నష్టంపై రైతులతో, సంబంధిత అధికారులతో ఆమె వివరాలు సేకరించారు. తుఫాన్ వల్ల జరిగిన నష్టానికి తగిన సాయం అందేలా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె. ప్రభాకర రావు, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, హార్టికల్చర్, వ్యవసాయ, రెవెన్యూ, సర్వే శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు గ్రామంలో వర్ధినేని హరీష్, రమ్యకృష్ణ జీవాన్ష్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం రాత్రి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వబ్రాహ్మణ వన భోజన మహోత్సవం



పొదిలి, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణ వనభోజన మహోత్సవ కార్యక్రమం ఆదివారం పట్టణంలోని శ్రీకృష్ణ గౌరక్ష గొసేవ కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వాస్తు,జ్యోతిష్యా పండితులు బ్రహ్మశ్రీ నూతక్కి శివక్రిష్ణా మాచార్యుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. తొలుత గోపూజతో ప్రారంభించి లోక కళ్యాణార్థం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించారు. అనంతరం భోజనాలు నిర్వహించి సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వినుకొండ శ్యామల మల్లికార్జున, నూతక్కి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమంలో మంత్రి గొట్టిపాటి జన్మదిన వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ మాత్యులు అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక అమ్మఆశ్రమంలో అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అమరావతి రియల్టర్స్ అండ్ బిల్డర్స్, మైత్రి వైన్స్ అధిపతులు ఏల్చూరి వెంకటేష్ పోపూరి శ్రీనివాసరావు నార్నె రామాంజనేయులు చెరుకూరి అనిల్ స్థానిక అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం జరిపించారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.



# ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలి: ఎస్పీ



సూర్యప్రతినిధి, బాపట్ల: అతివేగం ప్రమాదకరమని, ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వాహనాదారులు తప్పని సరిగా హెల్మెట్‌ను ధరించాలని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. ఆదివారం ఎస్పీ ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అధిక వేగంతో వాహనాలు నడిపే వారిపై, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలను నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. జరుగు తున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహ నాలపై ప్రయాణించే వారే మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ దరించకపోవడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఒక్కరినే బలిగొనవు...మొత్తం కుటుంబాన్నే విచ్ఛిన్నం చేస్తాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను కళ్లముందు చూస్తూనే ఉంటున్నామని, నష్టం జరిగిన అనంతరం ఆలోచించే కంటే ముందే జాగ్రత్త వహించాలన్నారు. రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నప్పటికీ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించడం వలన కొద్దిపాటి గాయాలతో ప్రాణాలు కాపాడుకోవచ్చునని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి స్వీయ రక్షణ పాటించాలన్నారు. వాహనదారులు నిర్దిష్టవేగంతో వాహనాలను నడపాలన్నారు. మోటారు వాహన చట్టాలు, రోడ్డు భద్రత నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని ప్రజలకు సూచించారు.

# కార్మిక ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వం నిర్బంధం ఆపాలి

## ఎలక్ట్రిక్ బస్సులతో ఆర్టిసి ఉనికికే ప్రమాదం – సిఐటియు బలోపేతానికి ప్రతినిధులు కృషి చేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లాలో సిఐటియు బలోపేతానికి ప్రతినిధులు కృషి చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక పిజియన్ కాంప్లెక్స్ కల్యాణ మండపంలో ఆదివారం జిల్లా మహాసభలు అధ్యక్షులు కాలం సుబ్బారావు, డీకే ఎం.రఫీ, పి.కల్పన, కొర్నేపాటి శ్రీనివాసరావు అధ్యక్ష వర్గం ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రేపు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం కార్మిక పక్షాన సిఐటియు పోరాడుతుందని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని విమర్శించారు. అదేవిధంగా నిరంతరము కార్మిక పక్షాలన పోరాటం చేసేది సిఐటియుదని అన్నారు. ఈ సందర్భంగా కొన్ని తీర్మానాలను మహాసభలు ఆమోదించాయి. అందులో జిల్లాను పారిశ్రామిక అభివృద్ధి చేయాలని ఉపాధి పెంచాలని,గ్రానైట్ పరిశ్రమను రక్షించాలని, కార్మిక ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వం నిర్బంధమును ఆపాలి,ఎలక్ట్రిక్ బస్ పాలసీ ఆర్టీసీల ఉనికే ప్రమాదం,ఈఎస్ఐ హాస్పిటల్ జిల్లా కేంద్రంలో నిర్మించాలి, సంక్షోభాన్ని నివారించే పలకల పరిశ్రమను కాపాడాలి వంటి మొత్తం40 తీర్మానాలను సభ ఆమోదించింది. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు సిఐటియు పోరాటాలు కార్మికుల ఐక్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కంకణాల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.కల్పన, జిల్లా కార్యదర్శి తాండవ రంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెల్లంపల్లి ఆంజనేయులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పిచ్చయ్య, రైతు సంఘం దర్శి మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు, సిఐటియు దొనకొండ మండల కన్వీనర్ చిరుపల్లి అంజయ్య, సిఐటి జిల్లా కమిటీ సభ్యులు బోడపాటి హనుమంతరావు, హనుమంతరావుతో పాటు స్థానిక సిఐటియు నాయకులు షేక్ కాలే బాషా, ఉప్పు నారాయణ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవ వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు 'అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవం' నిర్వహించడం జరిగింది. రూట జిల్లా గౌరవ అధ్యక్షులు జనాబ్ షేక్ సమీవుల్లా బాషా అధ్యక్షతన జరిగిన ఈ ఉర్దూ దినోత్సవంలో ఉర్దూ భాషా ప్రాముఖ్యత, ఉర్దూ భాషాభివృద్ధిపై చర్చించారు. ప్రముఖ కవి, ఉర్దూ రచయిత డాక్టర్ మహమ్మద్ అల్లామ ఇక్బాల్ జయంతి సందర్భంగా ఈ అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవంను జరుపుకుంటారు. ఈభారత దేశంలో లో పుట్టిన ఈ ఉర్దూ భాష అందరికి అవసరం అని తెలిపారు. ఉర్దూ డాక్టరేట్ పొందిన డాక్టర్ రైజ్ ఫాతిమాని ఘనంగా సన్మానించడం జరిగింది. బురానీ పీరాన్ ధన్యవాద తీర్మానాన్ని తెలిపారు. జాతీయ గీతం ద్వారా సభ ముగింపు పలికారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ అధ్యక్షులు ఓ.వీరా రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మార్కాపురం ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, రూట కార్యవర్గ సభ్యులు షేక్. అన్వర్ బాషా, సయ్యద్ సమీవుల్లా బాషా, పఠాన్ ముర్తుజ, షేక్ బురాని పీరా, పటాన్ అయుబ్ ఖాన్, సయ్యద్ అష్రాఫ్ అలీ, సయ్యద్ గఫార్, షేక్ రఫీ, షేక్ చాంద్ బాషా, జామియా మస్జిద్ ముతవల్లి ఎం.సబ్దర్ అలీ బేగ్, ఎం.గుల్షన్ బేగ్, ఉర్దూ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షులు పఠాన్ అబ్దుల్ వహీద్ ఖాన్, యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.వీరా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, దేవరాజు గట్టు ప్రధానోపాధ్యాయులు షేక్ రసూల్, ఉర్దూ ఉపాధ్యాయులు, ఉర్దూ భాషాభిమానులు, ఉర్దూ విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకయ్య ఆశ్రమంలో మంత్రి రవికుమార్ జన్మదిన వేడుకలు



మార్టూరు,మేజర్‌న్యూస్: కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా అమరావతి రియాల్టర్స్ అండ్ బిల్డర్స్, మైత్రి వైన్స్ వారిచే ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం జరిపి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలొ పోపూరి శ్రీనివాసరావు, ఏల్చూరి వెంకటేష్ (సాంబశివ పెయింట్స్ మార్టూరు), నార్ని రామాంజనేయులు, పోపూరి శ్రీనివాస రావు, చెరుకూరి అనిల్ కుమార్ పాల్గొని అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివరాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.



## వైభవంగా ఆర్యవైశ్య కార్తీక వన భోజన ఉత్సవం

కనిగిరి, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా కనిగిరి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ వారి ఆధ్వర్యంలో కార్తీక వన భోజనముల కార్యక్రమం ఏటిఆర్ గార్డెన్స్‌లో వైభవంగా జరిగింది. శ్రీశైలం నుండి వచ్చిన మరకత లింగమునకు మహాన్యామహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకమున వాసవి సత్రం అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు, అమ్మవారి ఆలయ అధ్యక్షుడు, కార్యదర్శి కోశాధికారి,దేవకి శ్రీనివాసులు, బచ్చు రమేష్, కొలిపర్తి వెంకటస్వామి, కోట కొండలు, నార్లపాటి మల్లికార్జునరావు, దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి అన్ని విధాల సహకరించిన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు దేవకి వెంకటే శ్వర్లు దంపతులను దేవాలయ కమిటీ వారు సన్మానించారు. ఈ కార్యక్రమానికి బచ్చు ఫ్యామిలీ బచ్చు వెంగళరావు గుప్తా, అంగులూరి అనిల్ కుమార్, పిఎం కృష్ణ, తాళ్లూరి కిరణ్, గర్రె శ్రీనివాసులు, ఆర్.నరేష్, తాళ్లూరి రామసుబ్బయ్య, పైడి మర్రి సత్యనారాయణ, శ్రీరామ్ మురళి, ఒగ్గు రాము, మునగ ప్రసాదు, కోటా సురేషు, రాచపూడి వెంకటేశ్వర్లు, పాల్వాది జయరాం, పాల్వాది జగదీష్, అద్దంకి వెంకట సుబ్రహ్మణ్యం, దేవస్థానం కార్యవర్గసభ్యులు, ఆర్యవైశ్య కార్యకర్తలు ఆర్యవైశ్య మహిళాసంఘసభ్యులు నిర్వహణలో సహకరించారు.

## ఎంఎస్ఎంఈ పార్కులో మండల టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 11వతేది మంగళవారం రాష్ట్రాభివృద్ధి ప్రధాత, స్వర్ణాంధ్ర సారధి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిసిపల్లె మండ లంలోని లింగన్నపాలెం వద్ద ప్రారంభించనున్న చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల పార్కు వద్ద ఏర్పాట్లను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు పరిశ్రమల స్థాపనతో ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో సిఎం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న యంఎస్ఎంఇ పార్కు ప్రారంభానికి మండలంలోని టిడిపి కూటమి నాయకులు అభిమానులు భారీగా తరలి రావాలని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకుని విజయవంతం చేయాలని సూచించినట్లు మండల టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు పలువురు మండలనాయకులు ఉన్నారు.



## పట్టణ 24. 26 వార్డులలో సంతకాల సేకరణ

రేపల్లె మేజర్ న్యూస్: కోటి సంతకాల సేకరణ 24,26,వార్డులో మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయవద్దని వైఎస్ఆర్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కరేటి శేషగిరి కోరారు.ఆదివారం రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ గణేష్ నాయకత్వంలో రేపల్లె పట్టణ 24.26 వార్డులలో సేవ్ మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిమటా బాలాజీ, 26 వార్డు ఇంచార్జ్ అబ్దుల్ ఖుర్దుస్, 24 వ వార్డు ఇంచార్జ్ ఫణి, బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకట కృష్ణారెడ్డి, రేపల్లె నియోజకవర్గం మహిళా విభాగం కన్వీనర్ వీసం నాగలక్ష్మి, రేపల్లె పట్టణ మహిళా విభాగం కన్వీనర్ బండ్రెడ్డి ఉమారాణి, వాణి, కవిత గౌస్, ఖాదర్ బాషా, లియాకట్ భాష., ఖాజా, గోపి, శివ, భాష, చైతన్య, సలీం, పార్ధు, కిట్టు, హేమంతు, అలీమ్, తదితరులు పాల్గొన్నారు.


## పేదలకు వైద్యం దూరం చేయడానికి కూటమి ప్రయత్నం



రేపల్లె మేజర్‌న్యూస్: పేదలకు వైద్యం దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వైయస్సార్ పార్టీ బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కర్రీ వెంకట కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ప్రజా వైద్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు తాకట్టు పెడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్న చంద్రబాబు తీరును కూటమి ప్రభుత్వం తీరును నిలదీస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల మాజి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం డాక్టర్ ఈవూరు గణేష్ సారధ్యంలో రేపల్లె పట్టణ టౌన్ కన్వీనర్ కరేటి శేషగిరి రావు 24వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.సైకం ఫణీంద్ర నాయకత్వంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇది సామాన్య ప్రజల ఆత్మగౌరవం అంశంగా పరిగణించిన జనం ఈ ఉద్యమానికి మద్దతు పలుకుతూ సంతకాలు చేస్తున్నారు. ప్రభుత్వ తీరును నిలదీస్తూ తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిమాట బాలాజీ, వైస్సార్సీపీ నాయకులు లియకత్ భాష,.అబ్దుల్ ఖుర్దుస్, బండ్రెడ్డి ఉమారాణి,. విసం నాగలక్ష్మి,.తాడి వాణి,.బాజి.ఖాదర్ వలి.వినోద్ .చైతన్య.వెంకయ్య . వంశీ.హేమంత్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్వదేశీ వస్తువులను వాడండి: బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు గిద్దలూరు పట్టణ ఆత్మ నిర్భర్ భారత్ కార్య క్రమ ఇంచార్జి బ్రహ్మానంద రెడ్డి పాల్గొనగా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ (మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా) మాయ బజార్‌లో డోర్ టు డోర్‌కు స్వదేశీ స్టిక్కర్ అంటిస్తూ స్వదేశీ వస్తువుల వాడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,మాజీ ఎస్సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,మాజీ మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాధర్ వలి షఫీ, సీనియర్ నాయకులు కె.చంద్ర మోహన్, కొప్పుల నర్సింహులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు శివపురం రవి కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకుందాం




బాపట్ల, మేజర్‌న్యూస్: 56 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న బాపట్ల మెడికల్ కళాశాల ను కాపాడుకోవాలని పిపిపి విధానంలో10 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వైపుకు తీసుకువచ్చిన 590 జీవన్ వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం స్థానిక ఎన్జీ హోమ్ లో ఏర్పాటుచేసిన ఆల్ పార్టీ సభలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు సభకు అధ్యక్షత వహించి అరువు.వారు మాట్లాడుతూ వైద్య విద్యను అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచనకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తిపలకలని మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ సదస్సులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెంట అంజిబాబు సిపిఐ కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు జిల్లా కార్యదర్శి సింగరకొండ సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య ప్రభుత్వ మెడికల్ కళాశాల కో కన్వీనర్ డాక్టర్ వసుంధర కుర్ర బీసీ కే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జే విద్యాసాగర్ సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ దర్శి విష్ణు శంకర్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తవ్వ సురేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## అద్దంకిలో మెగా కంటి వైద్యశిబిరం

### 876 మందికి కంటి పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ

### 300 మందికి కంటిశుక్లాల శస్త్రచికిత్సకు ఎంపిక

అద్దంకి మేజర్‌న్యూస్: కంటి సంరక్షణ అందరి బాధ్యత అని శంకర్ నేత్రాలయం వైద్యాధికారిణి డాక్టర్ చేతన అన్నారు. అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శంకర్ నేత్రాలయం, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్యశిబిరం ఆదివారం జరిగింది. రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ఈ మెగా వైద్యశిబిరం నిర్వహించారు. నియోజకవర్గస్థాయి లో నిర్వహించిన ఈ శిబిరానికి శంకర నేత్రాలయం నుంచి డాక్టర్ చేతన, డాక్టర్ తసీమ హాజరయ్యారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో మొత్తం 876 మంది రోగుల తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 300 మంది శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. 100 మందికి అవసరమైన మందులు ఇవ్వగా, 82 మందిని మెరుగైన పరీక్షల నిమిత్తం సిఫారసు చేశారు. 350 మందికి కళ్లజోళ్లు అందించారు. తెదేపా నేతలు మాట్లాడుతూ వైద్యశిబిరంకు వచ్చిన వారికి అన్నిరకాల సేవలు తాము అందించేవిధంగా చేపట్టినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో సాధారణ వైద్యశిబిరం కూడా నిర్వహించే యోచనలో ఉన్నామన్నారు. ఆసుపత్రి పీ.ఆర్.ఓ నాగబాబు మాట్లాడుతూ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం మా బాధ్యత అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడం రోగుల కర్తవ్యంగా చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: రాష్ట్ర మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్క ఆనందబాబు మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ఆదివారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. సీనియర్ తెలుగుదేశం పార్టీ అభిమాని వడ్లమూడి శివ నాగేశ్వరరావు.. వెంకటేశ్వరి కుమారుడైన చిరంజీవి వెంకట మనోజ్ కుమార్..చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి పావని వివాహ రిసెప్షన్‌కు విచ్చేశారు.ఈ సందర్భంగా శివ నాగేశ్వరరావు స్వగృహం వద్ద శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతం నిర్వహించారు.వ్రత మహోత్సవంలో పాల్గొన్న ఆనందబాబు నూతన వధూవరులను అక్షింతలు జల్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,డొక్కు పెద శ్రీనివాస రావు, యడ్ల జయశీలరావు,కుంచె వెంకటేశ్వరరావు,గాత్రం భావన్నారాయణ, కొలుసు పోతురాజు,వంగర వీరయ్య,ఆదిన బసవ పున్నయ్య, తిరువీధుల శ్రీధర్,కంభం సుధీర్, అలా శివ నాగేశ్వరరావు, శివ నాగేశ్వరావు సహోదరులు,బంధుమిత్రులు, తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్తను పరామర్శించిన కోన



బాపట్ల మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మూలపాలెం గ్రామంలో కొంద్రు సాల్మన్ రాజు (చిన్న సుబ్బారావు) అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. స్పందించిన బాపట్ల వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి కుటుంబాన్ని పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలను బాధ్యత కుటుంబానికి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొలిమేర అనిల్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు బెజ్జం రాజు ఉపాధ్యక్షుడు దక్కుమళ్ళ యాకోబు వడ్డీముక్కల శామ్యూల్ చంద్రశేఖర్ చిన్నబాబు వెరిచెర్ల బాబురావు బొలిమేర నవరాజు విజయరాజు చిన్న వీరయ్య జోగి రమేష్ యోజన విభాగం సభ్యులు కౌంటర్ కాలేవు బెజ్జం భాగ్యరాజు బెజ్జోన్ ధోని తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వనమా రామకృష్ణారావు జన్మదిన వేడుకలు

వేటపాలెం మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ గ్రూప్ ఆఫ్ కళాశాలల సెక్రటరీ వనమా రామకృష్ణారావు 60వ జన్మదిన వేడుకలు ఆదివారం కళాశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. జగదీష్ బాబు, మేనేజర్ ఆర్.వి. రమణ మూర్తి, అక్రిడేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి.ఎస్.రావు, విభాగాధిపతులు పి.హరిణి, ఆర్. రాజేంద్రప్రసాద్, ఎస్.వి.డి. అనిల్, సి. హరికిషన్, కె.విజయభాస్కరరెడ్డి, కె.సుబ్బారావు, ఈమ్మనియేల్, అమర్నాథ్, ఇంద్రనీల్, టి.కిరణ్ కుమార్, లక్ష్మి తులసి, వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. వారు సెక్రటరీ వనమా రామకృష్ణారావును పుష్ప గుచ్ఛాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి అందరితో ఆనందాన్ని పంచుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా రామకృష్ణారావు గ్రామంలోని అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, సేవా కార్యక్రమాలతో ఉదాహరణ చూపించారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగాశ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో విశేషాలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో భక్తులు అలంకరింపజేశారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింపజేశారు. దర్శికి చెందిన అమ్మవారు భక్తుడు కట్టకోట హరీష్ ప్రతి ఆదివారం శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని వివిధ రకాలపూలతో శోభాయమానంగా అలంకరింప చేస్తుంటాడు. దేవాలయం కొచ్చే భక్తులు దాహార్తిని తీర్చడానికి దేవస్థానం ప్రాంగణం లో 75 వేల రూపాయలతో మంచినీటి ట్యాంకును హరీష్ ఏర్పాటు చేశారు.

## నేడు పులిపాడులో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



ముండ్లమూరు, మేజర్ న్యూస్: మండలంలోని పులిపాడు గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ యంత్ర ప్రతిష్టా మహోత్సవం జరుగుతుందని నిర్వాహకులు దామెర్ల రమేష్ తెలిపారు. ప్రతిష్టాచార్యులు బ్రహ్మశ్రీ వజ్రాల శ్రీరామ శాస్త్రి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10:18 కి శ్రీ అభయాంజనేయ స్వామి, గణపతి ,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఒంటి వాహన, యంత్ర, బింబ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమం దామెర్ల రమేష్ రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో జరుగుతుంది అనంతరం అన్నదాన కార్యక్రమమును ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## జాతీయ రహదారిపై ఢీకొన్న రెండు లారీలు

### క్యాబిన్‌లో చిక్కుకుపోయిన డ్రైవర్





వేటపాలెం మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వేటపాలెం మండలం అక్కాయిపాలెం వద్ద జాతీయ రహదారి పై శనివారం అర్ధరాత్రి సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముందు వెళుతున్న లారిని వెనుక వెళుతున్న మరోక లారీ డీ కొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కంకట పాలెం నుండి ఒంగోలుకీ ధాన్యం బస్తాల లోడుతో హైచర్ లారీ వెళ్ళుతుండగా అదే రహదారిలో ముందు వేళ్ళుతున్న మరో లారీని వెనుక నుండి డీ కొట్టింది. ముందు వెళుతున్న లారీ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.ఈ ప్రమాదం లో ధాన్యం లోడుతో వెళుతున్న హైచర్ లారీ డ్రైవర్ మురళి లారీ క్యాబిన్ లో చిక్కుకుపోయాడు. విషయం తెలుసుకున్న వేటపాలెం ఎస్సై జనార్దన్ హుటా హుటిన ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్ర రక్త గాయాలైన డ్రైవర్ మురళిని 108 లో చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు చికిత్స అందించడంతో ప్రాణా పాయం తప్పింది. ఈ ప్రమాదానికి ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడమే కారణమని అటుగా పయనిస్తున్న వాహనదారులు తెలిపారు. ఘటనపై పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సాయం



చిన్నగంజాం మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగంజాం గ్రామం మహాలక్ష్మి కాలనీకి చెందిన కత్తుల రత్తమ్మ ఇటీవల మృతిచెందారు. ఆదివారం ఆమె ఇంటికి వెళ్లి మండలం వైస్ ఎంపీపీ ప్రసన్నలక్ష్మీ భర్త, సీనియర్ టిడిపి నాయకుడు తుమ్మలపెంట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి రూ.5,000 నగదు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంభ కోటేశ్వరరావు, ఇండ్ల శివ, నాగు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని భట్టిప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య అన్నారు. ఆదివారం హెల్మెట్ వినియోగంపై స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హెల్మెట్ వాడటం వలన ప్రాణాలను రక్షించుకోవచ్చని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,వాహనదారులు పాల్గొన్నారు.



## రామాపురం రిసార్ట్‌లో సత్యనారాయణ స్వామి వ్రతం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలోని రామాపురం సముద్రతీర ప్రాంతంలో పాకల నాగరాజు నూతనంగా నిర్మించిన రిసార్ట్స్‌లో శనివారం సత్యనారాయణస్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ దేవతా ఆరాధనతో ప్రారంభమయ్యే ప్రతి కార్యం విజయవంతమవుతుందని పేర్కొన్నారు. ప్రాంతీయ అభివృద్ధికి పర్యాటకం (టూరిజం) కీలకమని, రామాపురం తీర ప్రాంతం సహజ సౌందర్యంతో అభివృద్ధి సాధించే అవకాశం ఉందని అన్నారు. వ్రత కార్యక్రమంలో కూటమి నాయకులు, పాకల నాగరాజు కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాద విందు అందించారు.





## 11న సీఎం చంద్రబాబు పర్యటన

**మొదటి పేజీ తరువాయి** సభ్యులతో గడపకుండా పెట్టుబడుల కోసం విదేశాల్లో తిరుగుతూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. విశాఖలో పెట్టుబడుల సదస్సు ద్వారా 7.2 లక్షల ఉద్యోగుల కల్పన దిశగా ఎంఓయూలు కుదుర్చుకోనున్నాం. వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి మార్కాపురం కేంద్రంగా జిల్లా, త్వరితగతిన వెలుగొండ పూర్తికి ప్రత్యేక ప్రణాళికలతో జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కు జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు.

## నేడు ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నేడు సోమవారం ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. సాయంత్రం 5 గంటలకు రామ్ నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 7.30కి సంతపేటలోని సాయిబాబా గుడిలో శ్రీ మటంపల్లి దక్షిణామూర్తి ఆద్వర్యంలో జరుగు శ్రీశివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారు. 11వ తేదీన ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30కి కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గం, పి.సి. పల్లి మండలంలోని లింగన్నపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించు యం.ఎస్.యం.ఈ. పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

# ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రశంసించిన జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి

### ఎమ్మెల్యే ఏలూరికి ఆశీస్సులు అందించిన విజయేంద్ర సరస్వతి



పర్చూరు, మేజర్‌న్యూస్: పెదకాకానిలోని శంకర్ కంటి ఆసుపత్రిలో శనివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కాంచి కామకోటి పీఠ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా స్వామీజీ ఎమ్మెల్యే ఏలూరికి ఆశీస్సులు అందించారు. శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సహకారంతో నెలనెలా నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలూరి స్వామీజీకి వివరించారు. ఇప్పటి వరకు వేలాదిమంది లబ్ధిపొందగా, లక్షమందికి కంటిచూపు అందించడం ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. స్వామీజీ సేవా కార్యక్రమాలపై సంతోషం వ్యక్తం చేస్తూ, సమాజంలో ఇలాంటి సేవలు మరింత విస్తరించాలని ఆశీర్వదించారు. కంటి ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచే దిశగా ట్రస్ట్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలు వై.మంజులకు సత్కారం









ఒంగోలు, మేజర్‌న్యూస్: సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం అక్టోబర్ 5కు సంబంధించిన గురుదేవోభవ నేషనల్ అవార్డుల ప్రధానోత్సవం శ్రీ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత 15 ఏళ్లుగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని ఆనవాయితీగా సత్కరించి గౌరవిస్తున్నారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపి ఆర్.కృష్ణయ్య, మల్కాజ్‌గిరి డిసిపిఎస్ వెంకటరమణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన ఎంపిపిఎస్ సిఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.మంజుల 27 ఏళ్ళ ఉపాధ్యాయ వృత్తిలో వారు చేసిన సేవలను గుర్తించి వారిని ప్రత్యేకంగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేసి సత్కరించారు.

## నేడు కేంద్ర బృందం ఒంగోలుకు రాక


ఒంగోలు, మేజర్‌న్యూస్ : మొంథా తుఫాన్‌కు పంట నష్ట అంచనా వేసేందుకు నేడు కేంద్ర బృందం ఒంగోలుకు రానుంది. ఉదయం 11.15 గంటలకు రోడ్డు మార్గాన ఒంగోలు నగరానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30కి జిల్లా అధికారులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. 3.15 గంటల సమయంలో కొత్తపట్నం మండల పరిధిలోని అల్లూరు ప్రాంతాల్లో పర్యటిస్తారు. ఎన్జీపాడు, వమ్మేవరం ప్రాంతాల్లో పర్యటన అనంతరం చీరాల చేరుకొని స్టే అవుతారు.

## ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి: దారపునేని, బైరెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు జయరామిరెడ్డి పిలుపు ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని లింగన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 11న రానున్నారు. ఈ సందర్భంగా మాజీ కనిగిరి ఏఎంసీ చైర్మన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దారపునేని చంద్రశేఖర్ రెడ్డి, అలాగే పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి ఆదివారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో మాట్లాడుతూ 'కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో వెనుకబడిన ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్క్ ద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. స్థానిక యువతకు విస్తృతంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు. ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, కేఎస్ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఇద్దరు నాయకులు పిలుపునిచ్చారు.

# భైరవకోనలో ఆకుపాటి వెంకటేష్ పూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీకమాసం ఆదివారం కావడంతో భక్తులు పర్యాటకులు అధికసంఖ్యలో పాల్గొని జలపాతం వీక్షించి అమ్మవారు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి యువనేతలు ఆకుపాటి వెంకటేష్ (ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు) బోయినరాయుడు, మన్నేపల్లి రవి, గుత్తి మహేష్ తదితరులు, పలువురు భక్తులు పాల్గొని శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్తీకమాసం ఆదివారం సెలవు దినం కావడంతో భైరవకోనకు భక్తులు పర్యాటకులు భారీగా తరలిరావడంతో పరిసరాలు భక్తజనసందడి నెలకొన్నగా దేవస్థానం ఈఓ డి.వంశీ కృష్ణారెడ్డి, నిర్వాహకులు (చైర్మన్) ముప్పాళ్ల శ్యామ సుందరరాజు ఆధ్వర్యంలో దేవస్థానం సిబ్బంది ప్రత్యేక వసతులు కల్పించగా స్థానిక యస్ఐ వెంకటేశ్వరనాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటుచేసి ప్రమాదాలు జరగకుండా జలపాతం వద్ద పర్యవేక్షించారు.

## జంగమ సంక్షేమ సంఘ కార్తీక వన సమారాధన



చీరాల మేజర్ న్యూస్: జంగమ సంక్షేమ సంఘం, చీరాల వారి ఆద్వర్యంలో కార్తీకమాస సామాహిక రుద్రాభిషేకములు వన భోజన కార్యములను ఆదివారం చీరాల పట్టణంలోని గోలి సదాశివరావు పద్మశాలీయ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధి సాముహిక రుద్రాభిషేకాలతోపాటు పేద, ప్రతిభగల విద్యార్థులకునగదును అందజేసారు. ఒంగోలు వారిచే కూచిపూడి భరత నాట్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. సంపెట శేషయ్య శంఖాన్ని 6 నిమిషాల పాటు ఆపకుండాపురించారు. చివరిగా మహిళలకుబాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. పూజాకార్యక్రమాలను శ్రీశైల వేద పండితులైన శివదానం అరవింద్ కుమార్ పేట ఉమామహేశ్వరరావు పావళ్ళ శివవరప్రసాద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖి, చేజర్ల శ్రీను, రాచమల్లి బాల భాస్కర్, కిషోర్,శంఖం మహేష్, శంఖం సురేష్, రాజశేఖర్ రాజశేఖర్, కల్పం శ్రీను, మల్లేశ్వరి మరియు చీరాల ప్రాంత ప్రజలే కాకుండా మరియు ఇతర ప్రాంతాల నుంచి కూడా అనేకమంది జంగమ్మయ్యలు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## నక్కా శ్రీను పదవీ స్వీకారంలో గోవింద్



పుల్లలచెరువు, మేజర్న్యూస్: విజయవాడలోని ఆర్ అండ్ బీ హెచ్ఓడీ ఐకాన్ భవనంలో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్గా నక్కా శ్రీను పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమంలో పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్కా శ్రీనును సన్మానించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి శ్రీనువంటి నాయకులు మరింత కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



భట్టిప్రోలు, మేజర్న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలోని 216 జాతీయ రహదారి మార్గంలో సూరేపల్లి బ్రిడ్జి సమీపంలో ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు జరిగిన ప్రమాదంలో చెరుకుపల్లి మండలంలోని గూడవల్లికి చెందిన ఎస్ కె అహ్మద్ వలీ(27)మృతి చెందినట్లు ఎస్ఐ ఎం.శివయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె వైపు నుంచి వస్తుండగా స్కూటీని వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు.అహ్మద్ వలీ భార్య పి.సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,శవ పంచనామా నిర్వహించి,మృతుడిని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించి,కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివయ్య తెలిపారు.

## వైసీపీ కోటిసంతకాల సేకరణలో మితికేల గురవయ్య




సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ వైసీపీ అధిష్ఠానం పిలుపుమేరకు మండలంలోని డిజిపేట పంచాయతీ బొడావులదిన్నె గ్రామంలో వైయస్ఆర్ టియుసి జిల్లా అధ్యక్షుడు మితికేల గురవయ్య(ఎంపిటిసి) ఆధ్వర్యంలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు కరపత్రాలు అందజేసి కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేయడానికి మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు వైద్యకళాశాలాల ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకునేవరకు వైసిపి ప్రజాఉద్యమం చేస్తుందని ప్రజలు హర్షించే పాలన అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మితికేల గురవయ్య, సీనియర్ నేత పందిటి వెంగళరావు, స్థానిక వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.




## సీఎం సభను జయప్రదం చేయండి

వెలిగండ్ల, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నాయకులతో తెలుగుదేశం మండల అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసియంయస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ పి.సి.పల్లి మండలం లింగన్న పల్లె గ్రామ సమీపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్కును ప్రారంభిస్తారని తెలిపారు. కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని 21 పంచాయతీ కూటమి నాయకులు కార్యకర్తలు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంహెచ్ చైర్మన్ శ్యామల కాశి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి నాయకులు కర్నాటి భాస్కర్ రెడ్డి, కీసర రమణారెడ్డి, సంపతి రాజగోపాల్, ఆకుల రాజ్ కుమార్ నాయుడు, మోటాటి సుబ్బారెడ్డి, చిట్టి నరసింహారావు, యద్దనపూడి సలోమన్ రాజు, మండల ఐటిడిపి ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముప్పల శ్రీహరి 99వ జయంతి వేడుకలు



పొదిలి, మేజర్న్యూస్ : బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ ముప్పల శ్రీహరి రావు 99 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారుల ఆర్థిక సహకారం తో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో చిన్న బస్టాండ్ సమీపంలో ని గునుపూడి చెంచయ్య సత్రం నందు నిరుపేదలకు వస్త్రదానం మరియు అన్నదానం చేశారు. తొలుత స్థానిక ఎస్వి కేపీ డిగ్రీ కళాశాల లోని శ్రీహరి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఉదయం 11 గంటలకు నిరుపేదలకు వస్త్ర దానం మరియు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమం లో ముప్పల శ్రీహరి కుమారులు రాష్ట్ర గ్రీనరి మరియు బ్యూటిఫికేషన్ డైరెక్టర్ ముప్పల సుబ్బయ్య, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు, పేర్ల వెంకట శ్రీనివాసరావు, సామి పద్మావతి,ఎక్కలి శేషగిరి, గునుపూడి మధు సూదన్, కల్లం వెంకట సుబ్బారెడ్డి, కాకునూరి యలమందరెడ్డి, మాగులూరి రామయ్య, సామి రాజా శ్రీహరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి భాస్కర్రెడ్డి జన్మదిన వేడుకలు



జరుగుమల్లి, మేజర్న్యూస్: చిత్తూరు జిల్లా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసులు ఆధ్వర్యంలో తొలుత కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అంతేకాకుండా ఈ నెల 12వ తేదీన కొండేపిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అందుకు పోస్టర్ ఆవిష్కరణ చేపట్టినట్టు ఈ సందర్భంగా తెలిపారు. ఈ వేడుకలో మాజీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిన మదన్ మనోహర్ పాల్గొన్నారు.

## 12న అద్దంకిలో ప్రజా ఉద్యమసభ

సంతమాగులూరు మేజర్న్యూస్: ఈనెల 12వ తేదీన అద్దంకి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాల ప్రైవేటు కరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ అద్దంకి వైసీపీ సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ సభ జరగనున్నట్లు మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి అధికార ప్రతినిధి ఆరేశ్యామల వై వి భద్రారెడ్డి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రజా ఉద్యమ కార్యక్రమానికి మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## సేవా సంకల్ప ఛారిటబుల్ ట్రస్ట్ మెగా రక్తదాన శిబిరం




సంతనూతలపాడు, మేజర్న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోగల సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో సంతనూతలపాడుకు చెందిన సేవా సంకల్పు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 130 మంది రోగులకు వివిధ పరీక్షలు చేసి చికిత్సలు అందించారు. ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు చాపల వంశీకృష్ణ పర్యవేక్షణలో డాక్టర్ కొప్పోలు సౌమిత్వా పల్లవ్ రోగులకు చికిత్సలు అందించారు. ఆ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు ఒక నెలకు సరిపడి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి నెల రెండో ఆదివారం వీరి పర్యవేక్షణలో ఈ మెగా క్యాంపు లను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు వేమా నాగరాజు, ఆర్. జార్జి, కొత్తపల్లి ఆంజనేయులు, ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సాహెబ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అనిల్, గోపి, రజనీకాంత్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. షుగరు, బిపి, థైరాయిడ్, ఆర్థోపెడిక్, సీజన్ వ్యాధులకు సంబంధించి వైద్యులు కె. సోమిత్వ పల్లవ్ రోగులకు చికిత్సలు అందించారు. సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద వర్గాలకు ఉచితంగా అందిస్తున్న అన్నదాన వేడుకలు, వైద్య శిబిరాలు, తదితర వాటి పట్ల పలువురు ట్రస్టు ప్రతినిధులను ప్రత్యేకంగా ఈ సందర్భంగా అభినందించారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ ఆధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజాకార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూరహారతులు ఇచ్చారు.అనంతరం దేవస్థానంవారు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి నేత తిరుపతిరెడ్డి అకాలమృతి బాధాకరం



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు,మండల పిఎసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి తండ్రి చెరుకుపల్లె తిరుపతిరెడ్డి అకాలమృతి అత్యంత బాధాకరమని మండలానికి చెందిన పలువురు ప్రముఖులు నాయకులు అన్నారు. ఇటీవల కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న తిరుపతిరెడ్డి శనివారం మృతి చెందగా ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు ఆదివారం తిరుపతిరెడ్డి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మండలంలో టిడిపి అభివృద్ధికి కృషి చేసి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపుకోసం తీవ్రంగా కష్టపడి కీలకపాత్ర పోషించిన తిరుపతిరెడ్డి అకాలమరణం టిడిపికి తీవ్రనష్టమని మండలంలో టిడిపి ముఖ్యనాయకుని కోల్పోయినట్లు పలువురు టిడిపి నాయకులు అన్నారు. దివంగత తిరుపతిరెడ్డి పార్టీలకతీతంగా ప్రతిఒక్కరిని ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరిస్తూ అందరి అభిమానాన్ని పొందిన మహానాయకుడు అని సమాజానికి మంచివ్యక్తి దూరం కావడం బాధాకరమని పలువురు నాయకులు తెలిపి కుటుంబ సభ్యులను పరమార్శించారు.

## అందరికి న్యాయం న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయం




కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం కనిగిరి పట్టణంలోని ఏపి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ బాలికల వసతి గృహంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రజలకు న్యాయసేవలు అందించేందుకు న్యాయసేవాధి కార సంస్థ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు బాధితులకు నష్టపరిహారం అందించేలా కృషి చేస్తోందన్నారు. న్యాయవాదులను పెట్టుకొనే స్తోమత లేని పేదలకు న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తోందన్నారు. రూ.3 లక్షల లోపు ఆదాయం ఉన్నవారు, మహిళలు, పిల్లలు, పరిశ్రమల్లో కార్మికులకు ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చన్నారు.న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే న్యాయ సేవలు, చట్టాలపై అవగాహన కలిగివుండాలని తెలియజేస్తూ చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, స్టడీ టీచర్ వైజయంతి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ సేవలు, కార్తీక మాసం ప్రాముఖ్యతపై అవగాహన



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో పోలవరం సమీపంలోని సయ్యద్ హాజీ మౌలాలి ఫామ్ హౌస్ నందు రోటరీ క్లబ్ సింగరకొండ ఆధ్వర్యంలో ఆదివారమంత హంగామా ఫ్యామిలీ మీట్ 2.0 కార్యక్రమం ఉదయం 9గంటలకు ప్రారంభమై సాయంత్రం 4:30 గంటల వరకు జరిగినది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కార్తీక మాసం పూజలు,రోటరీ సమావేశం, ఆటలు పాటలు డాన్సులతో ఉత్సాహంగా సాగింది ఈ పోటీల్లో గెలుపొందిన వారికి, ప్రత్యేకమైన లక్కీ డిప్పులు కూడా తీసి బహుమతులు అందచేశారు. .ప్రతి ఒక్కరికి గిఫ్ట్ హ్యాంపర్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సభ్యులు సహకారాలు అందించారు. ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ చేస్తున్నటువంటి విస్తృత సేవలను అలాగే కార్తీక మాసం ప్రాముఖ్యత, ఫ్యామిలీ మీటింగ్ ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలో ప్రముఖులు వీరవల్లి రుద్రయ్య ,కాకాని రాధాకృష్ణ మూర్తి బివి కృష్ణారెడ్డి ప్రధానోపాధ్యాయులు గంగాధర్ సయ్యద్ హాజీ మౌలాలి, సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ చుండూరి మురళి సుధాకర్, శ్రీనివాసరావు సంక బాబు, మల్లాది శ్రీనివాసరావు, కరి రామయ్య, ఉబ్బాదేవ పాలన, లక్ష్మీరెడ్డి, సంది రెడ్డి శ్రీనివాసరావు ,అంజాద్ బాషా, జాగర్ల మూడి శ్రీలక్ష్మి హనుమయ్య, కోటేశ్వర రావు, పిపి రమేష్, కాకర్ల వెంకటేశ్వర్లు దేవి ప్రసాద్ ఊటుకూరి రామకోటేశ్వరరావు, కొల్లా భవానేశ్వరి, పి.వాణి , అద్దంకి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస రావు, ఆర్డర్ మిత్రులకు సభ్యులు పాల్గొన్నారు. ఫామ్ హౌస్‌లో ఉసిరి చెట్లు ఒక చెట్లు కాటన్ అనేక రకాల మొక్కలను నాటడం జరిగినది. ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు సెక్రటరీ ఆలహరి హరి ప్రసాద్ ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



బాపట్ల మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ లలితా త్రిపుర సుందరి పీఠం ఆధ్వర్యంలో ఈనెల 14న శ్రీ కోన ప్రభాకర్ రావు కళా క్షేత్రంలో గత 15 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత సామూహిక శ్రీసత్య నారాయణ స్వామి వ్రతాలు ఈ సంవత్సరం కూడా జరుగుతాయని ఈ వ్రతాలకు భక్తులు అధికంగా పాల్గొని స్వామివారి కటాక్షం పొందాలని పండిత శ్రీమాన్ ముత్తేవి శ్రీనివాస్ శశికాంత్ ఆదివారం తెలిపారు.



## సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

### - పట్టణ టీడీపి అధ్యక్షులు ఫిరోజ్ -

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 11న పిసిపల్లి మండలం లింగన్నపాలెం గ్రామం నందు జరుగు ఎమ్ఎస్ఎమ్ ఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని టీడీపి నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ టీడీపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఎమ్ఎస్ఎమ్ ఈ పార్కు ఏర్పాటు ద్వారా పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. పట్టణంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు ,అనుబంధ సంఘ అధ్యక్షులు, 20 వార్డుల ఇన్చార్జ్‌లు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్, కెఎస్ఎస్ సభ్యులు, తెలుగు మహిళలుఅందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్, వివిటర్ మనోహర్ రావు, బుల్లా బాలబాబు, పెన్నా వెంకటేశ్వర్లు, షేక్ జంషీర్, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 104 సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పొదిలి, మేజర్‌న్యూస్:104 సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని 104 గౌరవ అధ్యక్షులు కాలం సుబ్బారావు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోం లో ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తు ప్రజా సంజీవని గా పేరుతెచ్చుకున్న 104 వాహనాల్లో పని చేస్తున్న సిబ్బంది మాత్రం సమస్యలు వలలో చిక్కుకొని ఉన్నారన్నారు.చాలి చాలని వేతనాలు తో ఉద్యోగాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 104 సిబ్బందికి అరబిందో నుండి రావాల్సిన బకాయిలు గ్రాట్యువిటీ, ఎర్న్ లీవ్ లు డబ్బులు విషయం లో అన్యాయం జరిగిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి అరబిందో నుండి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుత యాజమాన్యం భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం కూడా ఉద్యోగుల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోకుండా ఉద్యోగుల మీద తీవ్రమైన ఒత్తిడి పెట్టి పనిచేయిస్తూ నిబంధనలను ఏ మాత్రం పాటించటం లేదన్నారు. ఇప్పటివరకు నియామక పత్రాలు కానీ పే స్లిప్స్ కూడా ఇప్పటి వరకు ఉద్యోగులకు అందచేయలేదనీ ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ అధికారులు యాజమాన్యం యూనియన్ ప్రతినిధులతో మీటింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో 104అధ్యక్షులు శ్రీనివాస రావు, శ్రీధర్ రెడ్డి, వర్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్:పిసి మండలం గుంటూరు లింగన్నపాలెం గ్రామంలో యంయస్‌యం పార్క్ ప్రారం భోత్సవ కార్యక్రమానికి ఉదయం 10 గంటలకు విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు మండల కనుక హనుమంతుని పాడు మండల పరిధిలోని 23 పంచాయితీల కెఎస్ఎస్ సభ్యులు బూత్ కన్వీనర్ యూనిట్ కన్వీనర్ క్లస్టర్ కన్వీనర్ మరియు గ్రామ పార్టీ, మండల పార్టీ, నియోజక పార్టీ, జిల్లా పార్టీ రాష్ట్ర పార్టీ వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ సంఘ నాయకులు,మహిళా కమిటీ సభ్యులు విధిగా 11వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు లింగన్నపాలెం గ్రామానికి విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## జిగురు అట్టలపై రైతులకు అవగాహన


ముండ్లమూరు, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాల రావ్ విద్యార్థులు పసుపు జిగురు అట్టలు పద్ధతి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పసుపు జిగురు అట్టలు ఎలా వాడాలి అన్న దాని గురించి రైతులకి వివరించారు. ఈ అట్టలు ద్వార నల్లి, తెల్లదోమ పురుగులను ఎలా నిర్మూలించాలో రైతులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో రావెప్ విద్యార్థులు పి.భరత్, పి.అర్జున్, ఎస్‌కె బాజీ, అప్రమేయ, అనుపమ్ రాయ్ పాల్గొన్నారు.

## విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో ప్రజలు ఆందోళన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పిడతల గుడిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి అంబేద్కర్ కాలనీ స్మశాన వాటిక వరకు 2014 సంవత్సరంలో విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసి నేటి వరకు విద్యుత్ కనెక్షన్లను విద్యుత్ శాఖ వారు ఇవ్వకపోవడంతో అంబేద్కర్ నగర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంకె సుబ్బారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ స్తంభాలకు గత ఐదు సంవత్సరముల నుంచి ఇప్పటివరకు విద్యుత్ కేబుల్ వైరు ఎస్టిమేషన్ వేసి ఇవ్వమని పంచాయితీ వారు విద్యుత్ శాఖ వారికి తెలియ జేసినను నేటి వరకు స్పందన లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి 18 నెలలు కావస్తున్న విద్యుత్ శాఖ వారు అంబేద్కర్ నగర్ విద్యుత్ స్తంభాలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం పట్ల నిర్లక్ష్యం వహించడంపై బిజెపి నేత సుబ్బారావు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ నగర్ అంటే విద్యుత్ శాఖ వారికి అంత నిర్లక్ష్యమా అంటూ సుబ్బారావు మండిపడ్డారు. ఇకనైనా విద్యుత్ శాఖ వారు గదా ఎంతో కాలంగా అంబేద్కర్ నగర్లో ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాలకు విద్యుత్ కనెక్షన్లను ఇచ్చి అంబేద్కర్ కాలనీ వాసులు ఇక్కట్లను పరిష్కరించాలని సుబ్బారావు కోరారు.

## భైరవకోనలో భక్తుల పూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీకమాసం ఆదివారం కావడంతో భక్తులు పర్యాటకులు అధిక సంఖ్యలో పాల్గొని జలపాతం వీక్షించి అమ్మవారు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి యువనేతలు ఆకుపాటి వెంకటేష్(ఎంపిటిసిల సంఘం జిల్లాఅధ్యక్షుడు)జోయినరాయుడు, మన్నేపల్లి రవి, గుత్తి మహేష్ తదితరులు, పలువురు భక్తులు పాల్గొని శ్రీత్రిముఖ దుర్గభర్గు లేశ్వరస్వామి కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషే కం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్తీక మాసం ఆదివారం సెలవు దినం కావడంతో భైరవకోనకు భక్తులు పర్యాటకులు భారీగా తరలిరావడంతో పరిసరాలు భక్తజన సందడి నెలకొన్నగా దేవస్థానం ఈఓ డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు(చైర్మన్)ముప్పాళ్ల శ్యామసుందరరాజు ఆధ్వర్యంలో దేవస్థానం సిబ్బంది ప్రత్యేక వసతులు కల్పించగా స్థానిక యస్ఐ వెంకటేశ్వరనాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటుచేసి జలపాతం వద్ద ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించారు.

## గంధం ఉత్సవంలో ముక్కు కాశిరెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం నాసరయ్య స్వామి గ్రంధం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు చిన్న నరసారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ముక్కు నాసర్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచి కూదలి అరుణ దశరథ, సొసైటీ అధ్యక్షులు కుందూరు నారాయణరెడ్డి, సానికొమ్ము రాఘవరెడ్డి, మండల కార్యనిర్వాహక కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, మండల కార్యదర్శి సుమిత్ర తిరుపతిరెడ్డి, పగదాల శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు దోసపాటి వెంకట నరసయ్య, రాయ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

